మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455

# ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :249 గురువారం జూలై 2 2026, పేజీలు - 4 వేల : 2/- | epaper.manaprajaprathinidhi.com | PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# కోడ్ భాష పేరుతో అక్రమ వసూళ్ల వ్యవస్థ నడుస్తోంది

## కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణ శాఖలో అవినీతి రాజ్యం?కోడ్‘ చెప్పకపోతే ఫైల్ కదలదు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయం అవినీతి ఆరోపణలతో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందాల్సిన కార్యాలయంలో ‘కోడ్‘ భాష పేరుతో అక్రమ వసూళ్ల వ్యవస్థ నడుస్తోందని వాహనదారులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.? పనుల కోసం వచ్చే ప్రజల దరఖాస్తులను కాకుండా, వాటి వెనుక ఉన్న ‘కోడ్‘లను చూసే పరిస్థితి నెలకొందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.!లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, పేర్ల మార్పిడి వంటి సేవలకు అధికారిక ఫీజులతో పాటు అనధికారికంగా భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్రోకర్ల ద్వారా వెళ్తే గంటల్లో పూర్తయ్యే పనులు, నేరుగా వచ్చిన సామాన్యులకు మాత్రం రోజుల తరబడి పెండింగ్‌లో పడుతున్నాయనే వాదనలు ఉన్నాయి.!**



(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా‘కోడ్‘ ఉంటేనే ఫైల్‌కు గ్రీన్ సిగ్నల్ ? కోడ్ భాషలో కమిషన్ల దందా..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలోని కొంతమంది అధికారులు, దళారులు ప్రత్యేక కోడ్ వ్యవస్థను అమలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. !ప్రతి ఫైల్‌కు ఒక సంఖ్య లేదా గుర్తు కేటాయించి, దానిని బట్టి పనుల ప్రాధాన్యత నిర్ణయిస్తున్నట్లు చెబుతున్నారు.? సరైన ‘కోడ్‘ ఉంటే పని వేగంగా పూర్తవుతుంది లేకుంటే వివిధ కారణాలతో ఫైళ్లు పక్కన పడేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.?▶**బ్రోకర్ల చేతిలో రవాణా శాఖ..?సామాన్యుడికి న్యాయం ఎక్కడ?**రవాణా శాఖ కార్యాలయ పరిసరాల్లో బ్రోకర్ల వ్యవస్థ బలంగా పాతుకుపోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.? దరఖాస్తుదారుడు నేరుగా వస్తే పనిలో ఆటంకాలు ఎదురవుతుండగా, బ్రోకర్ల ద్వారా వెళ్తే సులభంగా సేవలు అందుతున్నాయంటున్నారు. దీంతో ప్రజలు అనివార్యంగా దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.!▶**“ఫైళ్ల కంటే నోట్లకే ప్రాధాన్యతా..? రోజుకు లక్షల్లో వసూళ్ల దందా !**“రవాణా శాఖలో జరుగుతున్న అక్రమ వసూళ్ల ద్వారా రోజూ లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయనే ప్రచారం సాగుతోంది. ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు వాటాల వ్యవస్థ కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.? కొంతమంది సిబ్బంది ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తుండటంతో అవినీతి వ్యవస్థ మరింత బలపడిందని ప్రజలు అంటున్నారు.?▶**ఓవర్‌లోడ్ లారీలకు ఎవరి అండదండలు?**జిల్లాలో ఇసుక, గ్రానైట్ రవాణా చేసే వాహనాలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నప్పటికీ, ఓవర్‌లోడ్ వాహనాలపై ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని విమర్శలు ఉన్నాయి. కొందరు లారీ యాజమానుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుంటూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి.!▶**“కోడ్ రాజ్యంపై అధికారులు కొరడా ఝుళిపించేది ఎప్పుడు ?**“భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖలో






జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ వసూళ్లు, బ్రోకర్ల వ్యవస్థ, ‘కోడ్‘ సంస్కృతిపై జిల్లా కలెక్టర్, ఏసీబీ, విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీయాలని ప్రజలు కోరుతున్నారు. సామాన్యుల కష్టార్జితాన్ని దోచుకుంటున్న అవినీతి వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. **వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మ కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో**

మన ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :249 గురువారం జూలై 2 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# పాక్‌పై తాలిబన్ల ప్రతిదాడి...!

## సరిహద్దుల్లో మళ్లీ యుద్ధ మేఘాలు



- డ్రోన్లతో పాక్ భూభాగంలోని లక్ష్యాలపై దాడులు
- ఐసిస్ స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని తాలిబన్ వెల్లడి
- వైమానిక దాడులకు ప్రతీకారమేనంటూ అంతర్జాతీయ దృష్టి
- ఇరు దేశాల ఆరోపణలతో మరింత ఉద్రిక్తమైన పరిస్థితులు

కాబూల్, జూలై 1 (మనప్రజాప్రతినిధి): పాకిస్థాన్‌ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు మరోసారి ఉద్రిక్తంగా మారింది. ఇటీవల పాకిస్థాన్ నిర్వహించిన వైమానిక దాడుల అనంతరం, ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ బలగాలు పాకిస్థాన్ భూభాగంలోని లక్ష్యాలపై డ్రోన్ దాడులు నిర్వహించినట్లు ప్రకటించాయి. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతాల్లోని ఐసిస్ ఖొరాసన్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేపట్టినట్లు తాలిబన్ పేర్కొంది. ఈ ఘటనతో రెండు దేశాల మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. తమ దాడులు ఉగ్రవాద మౌలిక స్థావరాలపైనే జరిగాయని, పాకిస్థాన్ భూభాగాన్ని ఉపయోగించుకుని ఐసిస్ ఖొరాసన్ సంస్థ ఆఫ్ఘనిస్థాన్‌లో దాడులకు కుట్రలు పన్నుతోందని తాలిబన్ ఆరోపించింది. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అత్యంత జాగ్రత్తగా ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. అయితే ఈ దాడులపై పాకిస్థాన్ అధికారికంగా భిన్నమైన వివరాలు వెల్లడిస్తూ, కొన్ని డ్రోన్లను కూల్చివేసినట్లు పేర్కొంది. ఈ పరిణామాలకు కొద్ది రోజుల క్రితం పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్‌లో నిర్వహించిన వైమానిక, భూతల దాడులే కారణమని అంతర్జాతీయ 2

# అన్నా కాపాడండి.. నాకు పిల్లలున్నారు... చివరికి సజీవదహనం

- పల్నాడులో రెండు లారీలు ఢీకొని ఘోర ప్రమాదం
- డ్రైవర్లు, క్లీనర్లు కలిపి నలుగురు సజీవదహనం
- పేపర్ లోడ్ ఉండటంతో క్షణాల్లో మంటల్లో చిక్కుకున్న వాహనాలు



2

# వైద్యుల సేవలు ప్రశంసనీయం మంత్రి

- పల్నాడులో రెండు లారీలు ఢీకొని ఘోర ప్రమాదం
- డ్రైవర్లు, క్లీనర్లు కలిపి నలుగురు సజీవదహనం
- పేపర్ లోడ్ ఉండటంతో క్షణాల్లో మంటల్లో చిక్కుకున్న వాహనాలు



2

# కష్టపడితేనే విజయం కవిత

- మెహదీపట్నంలో ఉద్యోగ మేళాలో పాల్గొన్న కవిత
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశాలు కల్పించాలని సూచన
- యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపు



హైదరాబాద్, జూలై 1 (మనప్రజాప్రతినిధి): మెహదీపట్నంలోని కింగ్స్ ప్యాలెస్‌లో నిర్వహించిన ఉద్యోగ మేళాలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ విజయానికి ఎలాంటి అడ్డదారులు ఉండవని, కేవలం కష్టపడితేనే లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. ఉద్యోగ ఇంటర్వ్యూలలో అబద్ధాలు చెప్పకుండా నిజాయితీగా సమాధానాలు ఇవ్వాలని, తమపై తాము నమ్మకం పెంచుకోవాలని సూచించారు. ఈ ఉద్యోగ మేళాలో దాదాపు 150 సంస్థలు పాల్గొని రెండు వేల ఉద్యోగ అవకాశాలను కల్పించడం అభినందనీయమని కవిత అన్నారు. అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి న్యాయంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంస్థల ప్రతినిధులను కోరారు. ఇంజినీరింగ్, డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన వారితో పాటు పదో తరగతి ఉత్తీర్ణులైన యువత కూడా ఈ ఉద్యోగ మేళాకు పెద్ద 2

# అమెరికాలో భారతీయులకు భారీ ఊరట..!

- జన్మతః పౌరసత్వాన్ని కొనసాగించిన సుప్రీంకోర్టు
- ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులకు ఎదురుదెబ్బ
- లక్షలాది భారతీయ విద్యార్థులు, ఉద్యోగులకు లాభం



వాషింగ్టన్, జూలై 1 (మనప్రజాప్రతినిధి): అమెరికాలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థులు, ఉద్యోగులు, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న నిపుణులకు అమెరికా సుప్రీంకోర్టు కీలక ఊరటనిచ్చింది. అమెరికాలో జన్మించిన ప్రతి శిశువుకు రాజ్యాంగబద్ధంగా పౌరసత్వం లభిస్తుందనే హక్కును కొనసాగిస్తూ చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. దీంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జన్మతః పౌరసత్వాన్ని పరిమితం చేయడానికి చేసిన ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగిలింది. అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తొలి రోజే డొనాల్డ్ ట్రంప్ జన్మతః పౌరసత్వాన్ని పరిమితం చేస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమంగా అమెరికాలో నివసిస్తున్న తల్లిదండ్రుల పిల్లలకు, తాత్కాలిక వీసాలపై వచ్చిన విదేశీయుల పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇవ్వకూడదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఈ ఉత్తర్వులు 2

# విద్యా సంస్కరణలకు రాష్ట్రపతి ప్రశంసలు..!



- లోకేశ్ కృషిని అభినందించిన ద్రౌపది ముర్ము
- దేశానికే ఆదర్శంగా ఏపీ విద్యా విధానం నిలవాలని ఆకాంక్ష

అనంతపురం, జూలై 1 (మన ప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న మార్పులు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. విద్యా నాణ్యతను పెంచడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే దిశగా 2

# పాక్‌పై తాలిబన్ల ప్రతిదాడి...! సరిహద్దులో మళ్లీ యుద్ధ మేఘాలు

మెదటి పేజీ తరువాయి



విశ్లేషకులు భావిస్తున్నారు. పాకిస్థాన్ మాత్రం తమ భూభాగంలో వరుస ఉగ్రదాడులకు పాల్పడుతున్న మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకున్నామని చెబుతుండగా, ఆ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు మరణించారని తాలిబన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. పౌరుల మృతుల సంఖ్యపై ఇరు దేశాలు భిన్నమైన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి ప్రకారం పాకిస్థాన్ దాడుల్లో కనీసం 28 మంది పౌరులు మరణించగా, 49 మంది గాయపడ్డారు. మరోవైపు ఆఫ్ఘన్ అధికారులు మరణాల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉందని చెబుతున్నారు. పాకిస్థాన్ మాత్రం తమ ఆపరేషన్‌లో ఉగ్రవాదులే హతమయ్యారని ప్రకటిస్తోంది. ఈ పరిణామాలపై భారత్ కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ నిర్వహించిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, అవి ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ముప్పుగా మారుతున్నాయని పేర్కొంది. సరిహద్దు ఉద్రిక్తతలు మరింత పెరిగితే మొత్తం దక్షిణాసియా భద్రతా పరిస్థితులపై ప్రభావం పడే అవకాశముందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# అన్నా కాపాడండి.. నాకు పిల్లలున్నారు...చివరికి సజీవదహనం

మెదటి పేజీ తరువాయి



పల్నాడు, జూలై 1 (మనప్రజాప్రతినిధి): పల్నాడు జిల్లాలోని బోయపాలెం సమీప జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం నలుగురి ప్రాణాలను బలిగొంది. డివైడర్ ఎక్కిన ఓ లారీ ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొనడంతో రెండు వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయి. ఈ ప్రమాదంలో రెండు లారీల డ్రైవర్లు, ఇద్దరు క్లీనర్లు అక్కడికక్కడే సజీవదహన మయ్యారు. ఘటన స్థానికులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ప్రమాదానికి గురైన లారీల్లో ఒకటి భారీగా పేపర్ లోడ్‌తో వెళ్తుండటంతో ఢీకొన్న వెంటనే మంటలు వేగంగా వ్యాపించాయి. కొద్ది క్షణాల్లోనే రెండు లారీలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. మంటల తీవ్రత కారణంగా అందులో ఉన్నవారికి బయటపడే అవకాశం లేకపోయింది. స్థానికులు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ప్రమాద సమయంలో ఓ డ్రైవర్ "అన్నా కాపాడండి.. నాకు పిల్లలున్నారు" అంటూ ప్రాణభయంతో వేడుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే మంటలు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో అతడిని రక్షించడం ఎవరికీ సాధ్యపడలేదు. ఈ దృశ్యాలను చూసిన స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. డ్రైవర్ ఆర్తనాదాలు వినిపించినా కాపాడలేకపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే లారీల్లో ఉన్న నలుగురు మృతి చెందినట్లు అధికారులు నిర్ధారించారు. పూర్తిగా కాలిపోయిన వాహనాల నుంచి మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం కోసం తరలించారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. డివైడర్ ఎక్కి లారీ అదుపుతప్పడమే ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. మృతుల వివరాలను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపగా, జాతీయ రహదారులపై వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# కష్టపడితేనే విజయం కవిత

మెదటి పేజీ తరువాయి



సంఖ్యలో హాజరయ్యారని పేర్కొన్నారు. ఉద్యోగ ఇంటర్వ్యూలలో తెలిసిన విషయాలనే చెప్పాలని, తెలియని విషయాలను దాచిపెట్టకుండా నిజాయితీగా అంగీకరించాలని కవిత సూచించారు. అవసరమైతే కొంత సమయం ఇస్తే నేర్చుకుని పని చేస్తానని చెప్పడం తప్పుకాదన్నారు. నిజాయితీ, నేర్చుకోవాలనే తపన ఉన్న వారిని సంస్థలు తప్పకుండా గుర్తిస్తాయని యువతకు ధైర్యం చెప్పారు. తన వ్యక్తిగత అనుభవాన్ని కూడా ఈ సందర్భంగా కవిత పంచుకున్నారు. 2001లో అమెరికాలో ఉద్యోగాల కొరత ఉన్న సమయంలో తాను ఇంటర్వ్యూకు హాజరయ్యానని, కొన్ని ప్రశ్నలకు సమాధానం తెలియదని స్పష్టంగా చెప్పానని తెలిపారు. అయితే 20 రోజులు అవకాశం ఇస్తే నేర్చుకుంటానని చెప్పడంతో సంస్థ అవకాశం ఇచ్చిందని, ఆ సమయంలో కష్టపడి నేర్చుకుని ఉద్యోగం సాధించానని వివరించారు. ప్రస్తుతం ఏ నైపుణ్యాన్నైనా నేర్చుకోవడానికి ఎన్నో ఉచిత వనరులు అందుబాటులో ఉన్నాయని కవిత అన్నారు. ముఖ్యంగా అంతర్జాల వేదికల ద్వారా అనేక అంశాలను నేర్చుకోవచ్చని, యువత నిరంతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విజయానికి కష్టపడటం ఒక్కటే మార్గమని, అదే భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం వృత్తి విద్యా కళాశాలల్లో అధిక సంఖ్యలో యువతులు చేరుతున్నారని, వారికి కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని కవిత అన్నారు. ఉద్యోగం వస్తుందనే ఆత్మవిశ్వాసంతో ప్రయత్నాలు కొనసాగించాలని, ఒకసారి విఫలమైనా నిరుత్సాహ పడకుండా మళ్లీ ప్రయత్నించాలని యువతకు పిలుపునిచ్చారు. ఆత్మవిశ్వాసం, నిజాయితీ, కృషి ఉంటే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆమె పేర్కొన్నారు.

# వైద్యుల సేవలు ప్రశంసనీయం మంత్రి

మెదటి పేజీ తరువాయి



అనకావల్లి, జూలై 1 (మనప్రజాప్రతినిధి): జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర హోంమంత్రి అనిత వంగలపూడి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం సేవలందిస్తున్న వైద్యులు నిజంగా ప్రశంసనీయులని పేర్కొన్నారు. సమాజానికి కొండంత భరోసానిస్తున్న వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన వైద్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలు చేరువ కావడంలో ఈ భవనం కీలకంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో విశేష సేవలందిస్తున్న వైద్యులను మంత్రి ఘనంగా సన్మానించారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేసిన వైద్యుల సేవలను ఆమె ప్రత్యేకంగా కొనియాడారు. వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని, సమాజానికి వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. 'వైద్యో నారాయణో హరిః' అనే భావనను గుర్తు చేస్తూ, రోగులకు సేవ చేయడం దైవసేవతో సమానమని అనిత అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్న వైద్యులు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. వారి త్యాగం, సేవాభావాన్ని ఎప్పటికీ మరవలేమని పేర్కొన్నారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన, ఆధునిక పరికరాల ఏర్పాటు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేసిన అనిత, ప్రజల ఆరోగ్య సంరక్షణలో వారు ఇలాగే అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

# అమెరికాలో భారతీయులకు భారీ ఊరట..!

మెదటి పేజీ తరువాయి



అమెరికా రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొంటూ సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో వాటిని కొట్టివేసింది. ఈ తీర్పు భారతీయులకు అత్యంత కీలకంగా మారింది. ప్రస్తుతం అమెరికాలో సుమారు 32 లక్షల మంది చట్టబద్ధంగా నివసిస్తున్న భారతీయులు ఉన్నారు. అదేవిధంగా గ్రీన్‌కార్డు కోసం దశాబ్దాలుగా వేచి చూస్తున్న 10 లక్షల మందికి పైగా భారతీయులు ఉన్నట్లు అంచనా. హెచ్-1బీ, ఎల్-1, ఎఫ్-1 వంటి తాత్కాలిక వీసాలపై అమెరికాలో ఉంటున్న వేలాది భారతీయ కుటుంబాల పిల్లలకు ఈ తీర్పు వల్ల అమెరికాలో పుడితే స్వయంచాలకంగా పౌరసత్వం లభించనుంది. దీంతో వారి భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి తొలగనుంది. సుప్రీంకోర్టు తీర్పును భారతీయ-అమెరికన్ సమాజం హర్షించింది. ట్రంప్ ఉత్తర్వులు అమల్లోకి వచ్చి ఉంటే గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు తీవ్రంగా నష్టపోయేవని ఇండియన్ అమెరికన్ ఇంపాక్ట్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ తీర్పుతో అమెరికాలో పుట్టిన పిల్లలు అమెరికా పౌరులేనని మరోసారి అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసిందని వారు తెలిపారు. అమెరికా రాజ్యాంగం కల్పించిన హక్కులను కార్యనిర్వాహక ఉత్తర్వులతో మార్చడం సాధ్యం కాదని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం అమెరికా భూభాగంలో జన్మించిన వారందరికీ పౌరసత్వం వర్తిస్తుందని కోర్టు మరోసారి స్పష్టం చేసింది. అయితే జస్టిస్‌లు శామ్యూల్ అలిటో, నీల్ గోర్సచ్, క్లారెన్స్ థామస్ మాత్రం మెజారిటీ తీర్పుతో విభేదించారు. అయినప్పటికీ మెజారిటీ నిర్ణయమే అమల్లోకి వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం దేశానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. అయితే సుప్రీంకోర్టు రాజ్యాంగాన్ని ఆధారంగా చేసుకుని తీర్పు ఇవ్వడంతో దీన్ని మార్చాలంటే కేవలం కార్యనిర్వాహక ఉత్తర్వులు లేదా సాధారణ చట్టం సరిపోవని, రాజ్యాంగ సవరణ అవసరమవుతుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో అమెరికాలో జన్మతః పౌరసత్వ హక్కు యథాతథంగా కొనసాగనుంది.

# విద్యా సంస్కరణలకు రాష్ట్రపతి ప్రశంసలు..!

మెదటి పేజీ తరువాయి

తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. ఇదే ఉత్సాహంతో సంస్కరణలను కొనసాగించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు సూచించారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆమెకు వీడ్కోలు పలికేందుకు హెలికాప్టర్ వద్దకు వెళ్లిన మంత్రి లోకేశ్‌ను రాష్ట్రపతి ప్రత్యేకంగా తన వద్దకు పిలిచి మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పుల గురించి ప్రస్తావిస్తూ వాటిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి కేంద్రంగా అమలు చేస్తున్న కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలను అందిస్తాయని అభిప్రాయపడ్డారు. స్నాతకోత్సవ సభలో



మంత్రి లోకేశ్ చేసిన ప్రసంగాన్ని కూడా రాష్ట్రపతి ప్రశంసించారు. పట్టభద్రులకు జీవితంలో ముందుకు సాగేందుకు అవసరమైన ఆలోచనలు, విలువలు, లక్ష్యాల గురించి ఆయన ఇచ్చిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని పేర్కొన్నారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ప్రసంగం సాగిందని, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఇచ్చిన పిలుపు ప్రశంసనీయమని తెలిపారు. రాష్ట్రంలో విద్యా రంగాన్ని ఆధునికీకరించే లక్ష్యంతో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా బోధనా విధానాల్లో మార్పులు వంటి చర్యలకు ప్రాధాన్యం ఇస్తోంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. రాష్ట్రపతి చేసిన ప్రశంసలు రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానానికి మరింత గుర్తింపు తీసుకొచ్చాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా విద్యా రంగంలో పోటీ పెరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశముందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని విశ్లేషిస్తున్నారు. రాష్ట్రపతి చేసిన వ్యాఖ్యలు విద్యాశాఖ అధికారులతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపాయి. విద్యా రంగంలో ప్రారంభించిన సంస్కరణలను మరింత విస్తరించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, రాష్ట్రపతి అభినందనలు ఆ దిశగా మరింత ప్రోత్సాహాన్ని అందించాయని అధికారులు పేర్కొంటున్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచే విద్యా వ్యవస్థను రూపొందించాలన్న లక్ష్య సాధనకు ఈ ప్రశంసలు మరింత బలాన్ని ఇచ్చాయని అభిప్రాయపడుతున్నారు.

# అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలి




సూర్యాపేట (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు బుధవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలోజరిగిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.... జెండాలు మారినా.... అజెండాలు మాత్రం మారడం లేదని ప్రభుత్వాలు మారినా .... ప్రజల బతుకుల్లో మార్పు రావడంలేదని, కేవలం అధికారం సాధించడమే లక్ష్యంగా నోటికొచ్చిన వాగ్దానాలు చేసి అవి అమలు పరచలేక గారడీ మాటలతో కాలం వెళ్ళబుచుతున్న పాలకులకు ప్రజలు సరైన సమయంలో తగు రీతిలో గుణపాఠం నేర్పుతారని ఇది చరిత్ర చెబుతున్న సత్యం అని, బీసీల ఉద్ధరణకు పాటుపడతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీలకు 21 హామీలు ఇచ్చి ఉన్నారని అందులో ఏ ఒక్కటి కూడా అమలు జరగలేదని అలాగే ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క ఫ్రీ బస్సు మినహా మిగతా ఏ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయలేకపోయిందని ముఖ్యంగా రైతు భరోసా పూర్తిస్థాయిలో రైతులకు అందడం లేదని అలాగే పెన్షన్లు రెట్టింపు చేస్తా మన్న వాగ్దానం కూడా నీటి పాలయ్యిందని కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామన్న మాట కూడా ఏటిపాలయ్యిందని సూర్యాపేట జిల్లా వ్యాపితంగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నేటి నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న విబిజి రాంజీ చట్టాన్ని ఎత్తివేసి గతంలో లాగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అలాగే అర్థం లేకుండా ఎలాంటి ముందు చూపు లేకుండా ప్రవేశపెట్టిన యూరియా యాప్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే యూరియా యాప్ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఉస్తేల సృజన మేకల శ్రీనివాస్, కంబాల శ్రీనివాస్ బద్ధం కృష్ణరెడ్డి,పోకల వెంకటేశ్వర్లు బూర వెంకటేశ్వర్లు బత్తినేని హనుమంత రావు కొప్పోజు సూర్యనారాయణ, దేవరం మల్లీశ్వరి, రెమిడాల రాజు, అనంతుల మల్లిశ్వరి, కడియాల అప్పయ్య ఖమ్మంపాటి రాము, చిలక రాజు శ్రీను, జడ శ్రీనివాస్ రేగట్టే లింగయ్య ఎడెల్లి శ్రీకాంత్ ఐలాపురం లక్ష్మి చామల అశోక్,పాల్గొన్నారు

# శిథిలావస్థకు చేరిన మర్రికుంట బ్రిడ్జిని పునర్నిర్మించాలి

## -ప్రజల ప్రాణాలకు హాని జరిగాక ప్రభుత్వాలు స్పందిస్తాయా
## -వెంటనే బ్రిడ్జిని నిర్మించి ప్రయాణికుల కష్టాలను తీర్చాలి.
## -సిపిఐ డిమాండ్



గరిడేపల్లి (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ పై మర్రికుంట వద్ద ఆనాటి అవసరాలకు తగ్గట్టుగా బ్రిడ్జిని నిర్మించారని ఆ బ్రిడ్జిపై నేడు ప్రయాణించడానికి ప్రయాణికులు ప్రజలు భయంతో ప్రయాణిస్తున్నారని వెంటనే ప్రభుత్వం నేటి అవసరాలకు తగ్గట్టుగా పెద్ద బ్రిడ్జిని నిర్మించి ప్రయాణికుల కష్టాలను తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఈ రోజు సాగర్ కెనాల్ పై గల బ్రిడ్జి వద్ద రాష్ట్ర రోకో నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇరుకు వంతెన కారణంగా దశాబ్దాల కాలంగా ప్రయాణికులు ప్రయాణించడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఒక వాహనం మాత్రమే వెళ్లే విధంగా ఇరుకు బ్రిడ్జి వున్నదని, ఒక వాహనం వెళ్తే ఎదురుగా మళ్లీ ఒక వాహనం రావడం కుదరదని,చిన్న బండి కూడా వచ్చే పరిస్థితి లేదని ఈ ఇరుకు వంతెన పై ప్రయాణించి అనేకమంది క్షతగాత్రులయ్యారని, ప్రమాదవశాత్తు కొంతమంది మరణించడం కూడా జరిగిందని అయినా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం రాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.అధికారం లోకి వచ్చిన అన్ని ప్రభుత్వాలు పాలకులు కూడా మేము ప్రజల కోసమే పని చేస్తున్నామని చెప్పడం తప్ప ఆచరణలో అదే రుజువు కావడం లేదని ఆయన అన్నారు.గమంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని,ఈ బ్రిడ్జిని నిర్మించటం వారికి చాలా చిన్న విషయమని, మరియు వారు ప్రస్తుతం నీటిపారుదల శాఖ మంత్రిగా కూడా ఉన్నందున వారి నియోజకవర్గంలోనే ఈ ఇరుకు వంతెన ఉన్నందున ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే కొత్త బ్రిడ్జిని నిర్మించి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయు సీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ త్రిపురం సుధాకర్ రెడ్డి,ఆకుల శ్రీను,అంబటి గోవిందరెడ్డి,పంగా ఈదయ్య, యాట సైదులు, నందిపాటి కరుణాకర్, నందిపాటి చిన్న కాశయ్య,చింతకాయల కొండలు,తదితరులు పాల్గొన్నారు

# ఆట వస్తువు విరాళముగా ఇచ్చిన గౌరయ్య



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,మద్దూరు: జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం,వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆడుకోవడానికి పోగుల గౌరయ్య,ఒక జారుడు బండ ఉయ్యాల, సీ-సా (బ్యాలెన్స్) విరాళంగా అందించారు.పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు ఆటలు ఎంతో అవసరం.ఇంత మంచి మనసుతో పిల్లల కోసం ఆట వస్తువులు ఏర్పాటు చేసిన గౌరయ్య కి పాఠశాల యాజమాన్యం,గ్రామ సర్పంచ్ కర్నే సునీత మనోహర్,మరియు ఉప సర్పంచ్ మాచర్ల రఘు ముదిరాజ్,మరియు తల్లిదండ్రుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# వి బి జి రాంజీ బిల్లును రద్దును చేయాలి..




మనప్రజాప్రతినిధి// దినపత్రిక, చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి విబిజి రాంజీ బిల్లును తెస్తున్నదని ఈ బిల్లును రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు, తెలంగాణ రైతు సంఘం మూడు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కి సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వ్యవసాయ కార్మికులకు పేద రైతులకు ఉపాధి లభించే విధంగా ఎంతో ప్రాధాన్యత గల ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్న ఈ చట్టము లోని మహాత్మా గాంధీ పేరును తొలగించడం సరైంది కాదని కేంద్ర ప్రభుత్వము ఉపాధి హామీ పనులకు బడ్జెట్లో డబ్బులు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీద భారాలు మోపుతున్నదని దీనిని ఖండిస్తున్నామని వెంటనే ఈ బిల్లును తొలగించక కాలయాపన చేస్తే వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించి బిజెపి మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిపిస్తామని హెచ్చరించారు.అదేవిధంగా ప్రతి సంవత్సరానికి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని,రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని,పనిచేసిన పదిహేను రోజుల్లో డబ్బులు ఇవ్వాలని ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండ కింది అరుణ్ కుమార్,బోయిన మల్లేశం,పొన్నమైన సిద్ధులు,నంగి మైసయ్య,తుప్పతి రాజు,కత్తుల నరసింహారెడ్డి,గర్నపల్లి చంద్రం,పాల వెంకటేశం,తాడూరి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా షరీఫా బేగం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పన్నెండవ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా. చేర్యాల పట్టణ కేంద్రంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ పథకం ద్వారా నిరుపేద కుటుంబానికి అండగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని ప్రజా ప్రభుత్వం భావిస్తోంది. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,సహకారంతో మరియు కొమ్మూరి ప్రతాపరెడ్డి,సహకారంతో చేర్యాల పట్టణ కేంద్రంలోని మాచర్ల అండాలు ఆంజనేయులు,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏడవ వార్డు కౌన్సిలర్ పొతిగంటి ప్రసాద్.చేర్యాల మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ ఖాజా మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటం మల్లేశం,బుట్టి యాదగిరి,పచ్చిమడ్ల వెంకటయ్య గౌడ్,నీలం సన్నీ,శనిగారి బిక్షపతి,తుమ్మలపల్లి సంతోష్,వార్డు ఆఫీసరు అనిల్,శరత్,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన అదనపు సిఇఓ అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు.బీఎల్వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు. అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి... అందరూ భాగస్వామ్యం కావాలి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఖమ్మం టౌన్ ఏసీపీపర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అందరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నగరంలోని డా,, బిఆర్. అంబేద్కర్ మహిళ జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, చెట్ల ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాలు, రోడ్లకిరువైపులా సామూహికంగా మొక్కలు నాటే డ్రైవ్లు చేపడతామన్నారు.కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, కాలేజ్ ప్రిన్సిపాల్ యం. రాజలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా,,బి. కనకవల్లి, ఇన్స్పెక్టర్ కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్ పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్ పనితీరు, పోలీస్ ప్రణాళికను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు పట్టిష్ట ప్రణాళిక. ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్ధరణలో సామర్థ్యంతో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది.వాహనదారులు, ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండాలి. రోడ్లు ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలు తొలగించడానికి ఆపరేషన్ రోప్. .సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనునిత్యం పెరుగుతున్న ప్రజల, వాహనాల రద్దీదృష్ట పోలీస్ శాఖ అత్యంత ప్రణాళికతో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం ఎక్స్ రోడ్ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగింది. ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ట్రాఫిక్ సిగ్నల్స్ ల పనితీరు, పోలీస్ సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, ట్రాఫిక్ ఎస్సై సాయిరాం లతో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీని పునరుద్ధరించి సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంలో భాగంగా ఆధునిక పద్ధతుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించామని తెలిపారు, ప్రజలు వాహనదారులు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. వాహనదారులు పాదాచారుల ప్రయాణానికి అనుకూల వాతావరణం కల్పించడంలో భాగంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని సర్దుబాటు చేయడానికి ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం అన్నారు. నియమ నిబంధనలు పాటిస్తూ ప్రణాళిక మేరకు సిగ్నల్స్ ఏర్పాటు చేశామని వాహనదారులు, ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరిస్తూ ప్రయాణం చేయాలని ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణించాలని సూచించారు. స్థానిక వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను వాహనదారులు వినియోగించుకుంటున్నారని అన్నారు. పోలీసు సిబ్బంది సామర్థ్యంతో పనిచేస్తూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తున్నారని అన్నారు. వాహనదారులు ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ట్రాన్స్పోర్ట్ వాహనాలైన ఆటోలు ఇతర పెద్ద వాహనాలు సిగ్నల్స్ వద్ద అప్రమత్తంగా నడుచుకోవాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని జరిమానాలు చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం




(మన ప్రజాప్రతినిధి జులై 01):దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ కౌన్సిలర్ బి. శివకుమార్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మంగ్తా నాయక్, సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉచిత బహుమతులు మరియు క్యాష్ ప్రైజ్‌ల పేరుతో జరిగే మోసాలు, ఏపీకే (ఫ్రాఖ) లింకుల ప్రమాదాలు, ఓటీపీ మోసాలు, డిజిటల్ భద్రత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఇతరులతో పంచుకోకూడదని హెచ్చరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని సైబర్ భద్రతకు సంబంధించిన విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస రెడ్డి, దయానంద్, సుధాకర్, రాజు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భాగ్యమ్మ, రమ్య, నాగేశ్వరరావు, పవన్ కుమార్, సమత, గంగారం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు



మనప్రజాప్రతినిధి// సూర్యాపేట జిల్లా :ఇంటింటికి వెళ్లి 'సర్' కార్యక్రమం తనిఖీఒకే కుటుంబం.. ఒకే పోలింగ్ కేంద్రం ఉండాలి రెండు చోట్ల ఓటు ఉంటే ఒకటి తొలగిస్తాం బిఎల్ఓలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బిఎల్ఓలను ఆదేశించారు. బుధవారం ఆయన హుజుర్ నగర్ పట్టణంలో జరుగుతున్న 'సర్' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలి హుజుర్ నగర్ లో బిఎల్ఓలు ఫారాలు పంపిణీ చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. 2002 నాటి వివరాలకు, ప్రస్తుత వివరాలకు తేడాలను ఎలా గుర్తిస్తున్నారని ఆరా తీశారు. ఇంట్లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు? బిఎల్ఓలు ఫారాలు ఇచ్చారా? ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. బిఎల్ఓలు వెళ్లేటప్పుడే ఫామ్-6, 8 వెంట తీసుకెళ్లాలని సూచించారు.రెండు చోట్ల ఓటు ఉంటేకట్ ఎవరికైనా రెండు చోట్ల ఓటు హక్కు ఉంటే, వారు ఎక్కడ ఉండాలో ముందే నిర్ణయించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లేనిపక్షంలో రికార్డుల ఆధారంగా అధికారులే ఒక చోట ఓటును తొలగిస్తారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉండకూడదని సూచించారు. ప్రజలు అడిగిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కొత్త ఓట్ల నమోదు, తప్పుల సవరణ కోసం ప్రజలు త్వరగా వివరాలు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, బి ఎల్ ఓ లు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లెక్కల మాస్టారైన జిల్లా కలెక్టర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సర్కారు బడిలో తేజస్ నంద్ లాల్ పవార్ సందడి హుజూర్ నగర్ గర్ల్స్ హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ. చాక్ పీస్ పట్టి విద్యార్థులకు లెక్కలు నేర్పిన వైనం.చదువుతో పాటు క్రమశిక్షణపై విద్యార్థులకు దిశానిర్దేశం ఆయన జిల్లాకు బాస్.. నిత్యం ఫైళ్లు, సమీక్షలతో బిజీగా ఉంటారు. కానీ, ఒక్కసారిగా కలెక్టర్ తన హోదాను పక్కన పెట్టి లెక్కల మేస్టార్ అవతారమెత్తారు. చేతిలో చాక్ పీస్ పట్టుకుని బ్లాక్ బోర్డుపై లెక్కలు వేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.బ్లాక్ బోర్డు వద్దకు వెళ్లి-పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ నేరుగా తరగతి గదిలోకి వెళ్లారు. అక్కడ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. చదువు ఎలా సాగుతోంది? ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంలో ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా బ్లాక్ బోర్డు దగ్గరకు వెళ్లి విద్యార్థులకు లెక్కలు బోధించారు. కష్టమైన సూత్రాలను సులభంగా ఎలా గుర్తుంచుకోవా లో వివరించారు. కలెక్టర్ స్వయంగా పాఠాలు చెబుతుంటే విద్యార్థులు ఆసక్తిగా విన్నారు.అనుమానాలు నివృత్తి.కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్ ఓపిగ్గా నివృత్తి చేశారు. చదువుపై ఏకాగ్రత ఉంచాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బడికి రావాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి డివిజనల్ అధికారి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్, డే వేడుకలు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా జిల్లా చేగుంట జూలై 01,:చేగుంట పట్టణ కేంద్రం లో 'లయన్స్ క్లబ్ చేగుంట 'అధ్యక్షులు రజనకు రాంచంద్రం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమిపై కంటికి కనిపించే దేవుళ్లు డాక్టర్లు అని, ప్రాణదాతలుగా వారు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆయన కొనియాడారు.అలాగే నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం శ్రమించే వారిని గుర్తించి సన్మానించడం.. వారిపై ఉన్న గౌరవంతో పాటు భవిష్యత్తులో వారు మరింత బాధ్యతగా పనిచేసేలా ప్రోత్సహిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా చేగుంట లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా రజనకు రాంచంద్రం కార్యదర్శి బుర్కా నాగరాజు, కోశాధికారి దుర్గం అనిల్ కుమార్ ఎన్నికయ్యారు.

# ప్రముఖ డాక్టర్ జగన్మోహన్ రావు ను సన్మానం చేసిన అల్లాడి ఆనంద్ కుమార్



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 01 జూలై:ఇల్లంతకుంట మండలంలోని ప్రముఖ డాక్టర్ జగన్మోహన్ రావు ను, డాక్టర్ శేఖర్ ను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ పురోహితుడు అల్లాడి ఆనంద్ శర్మ వారిని శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అల్లాడి ఆనంద్ శర్మ మాట్లాడుతూ మన ప్రాచీన ఆయుర్వేదం నుంచి నేటి కాలపు అలోపతి వరకు భారతీయ వైద్యులు తమ నైపుణ్యం దాతృత్వంతో ప్రపంచ స్థాయి జాతిని గడించారు అని తెలియజేశారు. ప్రాచీన కాలంలో శస్త్ర చికిత్స ప్లాస్టిక్ సర్జరీలకు బాటలు వేసిన చరకుడు, సుశ్రుతుడు, వాగ్బాటుడు వంటి యోగ్యులైన వైద్యులు నేడు డాక్టర్ బి సి రాయ్ సహా ఇంకా ఎందరెందరో వైద్యుల కృషి వెల కట్టలేనిది అని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసము ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాభివందనాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, కొంజర్ల మహేష్ , ఇంజనీర్ కోలన్నారెడ్డి, పుల్లల శ్యామ్, ప్రముఖ స్వర్ణకారుడు ఎర్రోజు అభిరామ్, అంతటి శ్రీకాంత్, కోహెడ సత్యనారాయణ, అల్లాడి సంగీత, అల్లాడి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపురం ఎక్స్ రోడ్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధమైన మహిళా సంఘ భవనం




ప్రజాప్రతినిధి మోతే:మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైందని గ్రామ సర్పంచ్ కోలా లింగయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి కార్యక్రమాలు, సంఘ సమావేశాలు మరియు మహిళా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు శాశ్వత వేదికగా ఈ భవనం ఉపయోగపడుతుందని, గ్రామ మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఇది ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సహకారంతో భవనం నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రజాప్రతినిధులు మరియు గ్రామ మహిళల సమక్షంలో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ కోలా లింగయ్య వెల్లడించారు.

# వాహనాల రద్దీ ట్రాఫిక్ లో చిక్కుకున్న వృద్ధుడు..




మన ప్రజాప్రతిని వ్యక్తులు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సమయస్ఫూర్తి ప్రదర్శించి వృద్ధున్ని సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన హోంగార్డ్.సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద రెడ్ సిగ్నల్ పడగానే వాహనాలు ఆగిపోయాయి వృద్ధుడు బస్టాండ్ లోకి వెళ్ళడానికి రోడ్డు దాటడానికి ప్రయత్నం చేస్తూ బయలుదేరాడు, గ్రీన్ సిగ్నల్ పడగానే వాహనాలు ఒక్కసారిగా వెళ్ల సాగాయి,, వాహనాల రద్దీ ట్రాఫిక్ లో ఆ వృద్ధుడు చికున్నాడు, అక్కడే విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ నరేష్ వృద్ధున్ని గమనించి సమయస్ఫూర్తితో వాహనాల మధ్యనుండి బయటకు తీసుకువచ్చి, బస్టాండ్ లోకి చేర్చాడు. ఇది గమనిస్తున్న స్థానికులు హోంగార్డ్ ను అభినందించారు

# జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఎర్రుపాలెం, మధిర, మడుపల్లి శాఖ గ్రంథాలయాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా జిల్లాలోని శాఖ గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా ఎర్రుపాలెం, మధిర, మడుపల్లి శాఖ గ్రంథాలయాలను సందర్శించి గ్రంథాలయ భవనాలు, మౌలిక సదుపాయాలు, పాఠకులకు అందుతున్న సేవలు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి గ్రంథాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని అభివృద్ధి అవసరాలను స్వయంగా పరిశీలించారు.ఎర్రుపాలెం శాఖ గ్రంథాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్ , కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు మరియు ఇతర నాయకులు గ్రంథాలయంలోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, కిటికీల ఏర్పాటు, భవనానికి పెయింటింగ్, విద్యుత్ సౌకర్యాల కల్పన వంటి అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్ అందుబాటులో ఉండే నిధులను బట్టి దశలవారీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.మధిర పట్టణ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించిన శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా , తాజా స్టడీ మెటీరియల్, ఉద్యోగ మరియు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలు, వారపత్రికలు, మ్యాగజైన్లు, సాధారణ విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉంచడంతో పాటు భవనానికి మరమ్మతులు, పెయింటింగ్ తదితర అంశాలను పరిశీలించి, అందుబాటులో ఉండే నిధులను బట్టి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించి గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మడుపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ భవనం, ప్రాంగణం, పాఠకులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా , గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి తాజా స్టడీ మెటీరియల్, కొత్త పుస్తకాలు, ఉద్యోగ, పోటీ పరీక్షల మెటీరియల్, దినపత్రికలు, వారపత్రికలు, మ్యాగజైన్లు, సాధారణ విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉంచడంతో పాటు, గ్రంథాలయ భవనానికి మరమ్మతులు, పెయింటింగ్, ప్రహరీ గోడ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని సభ్యులు కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ గ్రంథాలయంలోని అన్ని సమస్యలను సానుకూలంగా పరిశీలించి, అందుబాటులో ఉండే నిధులను బట్టి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి శాఖ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడం జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన లక్ష్యమని, గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, పాఠకులకు నాణ్యమైన గ్రంథాలయ సేవలు, మెరుగైన అధ్యయన వాతావరణం కల్పించేందుకు అందుబాటులో ఉండే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెంలో ఇస్మాయిల్ , కంచర్ల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు. మధిరలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనాధని కుమార్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీమతి నకిరికంటి రాజేశ్వరి, షేక్ రసీదున్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ నాయకులు వెంకయ్య బాబు, మోదుగు బాబు , అద్దంకి మంజీరా, సాలిక సురేష్ , జాకీర్ హుస్సేన్, తోట సాయి మైలవరపు చక్రి , నాగ మురళి గాలి ప్రసాద్ పాల్గొన్నారు. మడుపల్లిలో మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనాధని కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ తలుపుల వెంకటేశ్వర్లు మున్సిపల్ కౌన్సిలర్లు నకిరికంటి రాజేశ్వరి, షేక్ రసీదున్, కాంగ్రెస్ నాయకులు ఓట్ల కృష్ణమూర్తి చింతల రాము , ధర్మపురి నరసింహారావు వెంకటనారాయణ ఏసు పోగు రామారావు సాంబశివరావు వెంకటేశులు స్లీపర్ విజయ్ కుమార్, గ్రంథాలయ ఇన్‌చార్జి నాగలక్ష్మి , జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు వెంకయ్య బాబు మోదుగు బాబు , మతి అద్దంకి మంజీరా, సాలిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై కంది విత్తనాల పంపిణీ కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ : పప్పు దినుసు పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్ (పీూచీూ) పథకంలో భాగంగా కందులు ఎల్ ఆర్ జి 133 రకం విత్తనాలను రాయితీపై బుధవారం రోజు ఆగ్రో రైతు సేవ కేంద్రం వెలికట్ట నందు కొండపాక మండలం ఏఎంసి చైర్మన్ మండల వ్యవసాయ అధికా రి రైతులకు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని, పంటల వైవిధ్యం పాటిస్తూ పప్పు దినుసు పంటలు సాగు చేసుకోవడానికి నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది.కాబట్టి రైతులు కంది విత్తనాలను సబ్సిడీ ద్వారా పొంది పప్పు దినుసుల పంటలను విస్తీర్ణం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్,తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ వెంకటేష్ , మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు దినోత్సవం పురస్కరించుకొని బీఆర్‌ఎస్ వినూత్న నిరసన



నేరేడుచర్ల ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక): రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతు భరోసా పథకం అమలులో ప్రభుత్వం రైతులను నిరాశపరిచిందని, అర్హులైన రైతులందరికీ ప్రయోజనం అందడం లేదని విమర్శించారు.ఆసరా పెన్షన్ల పెంపు, మహిళలకు ఆర్థిక సహాయం, రూ.500 గ్యాస్ సిలిండర్, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, ఇందిరమ్మ ఇళ్లు, బీసీలకు షాపింగ్ మాల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నికల హామీలు ఇంకా పూర్తిగా అమలు కాలేదని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, రామ్, సైదులు, మన్సూర్ అలీ, తకెళ్ల నాగార్జున, షేక్ నాగుల్ మీరా, సతీష్, సైదిరెడ్డి, శివనాయక్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వైద్యులకు వాసవి క్లబ్ ఘన సన్మానం



నేరేడుచర్ల : (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా నేరేడుచర్ల వాసవి క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను ఘనంగా సన్మానించారు.మాజీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాది జూలై 1ను జాతీయ డాక్టర్స్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ నాగిని, డాక్టర్ శృతి (హోమియో), రామాపురం డాక్టర్ సాయిరాం, కల్మలచెరువు డాక్టర్ శ్రీనివాస్, అప్పన్నపేట డాక్టర్ అఖిల్‌లను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు.కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి, ట్రెజరర్ చారగుండ్ల వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా చైర్‌పర్సన్ కందిబండ శ్రీనివాసరావు, మాజీ జిల్లా చైర్‌పర్సన్ కొత్త లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్, మాజీ జిల్లా చైర్‌పర్సన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, సభ్యులు నీలా శ్రీనివాస్, జూలూరు అశోక్, తాళ్లూరు శ్రీనివాస్, కొక్కండ్ల వెంకటేశ్వర్లు, సత్యం, వీరవెల్లి శ్రీనివాస్, తడకమళ్ల స్వామి, గజ్జల కోటేశ్వరరావు, వనితా క్లబ్ ట్రెజరర్ శివాని, మాజీ జిల్లా చైర్‌పర్సన్ వీరవెల్లి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వాసవి క్లబ్, వనితా క్లబ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ
## మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు



దేవిపట్నం, జూలై 1 ప్రజాప్రతినిధి న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వృద్ధులు, వికలాంగులకు,నేరుగా పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. నెలలో ఒకటో తారీఖు రాగానే అవ్వాతాతలకు, వికలాంగులకు, ఇతర లబ్ధిదారులకు వారి ఇంటివద్దకే వచ్చి పింఛన్ డబ్బులను గౌరవప్రదంగా అందించడం ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు.గతంలో పింఛన్ల కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, కానీ నేడు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం లబ్ధిదారుల ముంగిటకే లబ్ధిని చేకూరుస్తూ వారి ముఖాల్లో ఆనందం నింపుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాగాకు బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, ఐ టి డి పి కార్యదర్శి కుటుంబ రెడ్డి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా 10 మందికి తీవ్ర గాయాలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై జూలై 01,: ఆటో బోల్తా పడి పదిమందికి తీవ్ర గాయాలు సంఘటన చేగుంట పట్టణ కేంద్రం చోటుచేసుకుంది, స్థానికుల వివరాల ప్రకారం చేగుంట గ్రామస్తులు తమ సమీప బంధువుల పెళ్లి కోసం చిన్న శంకరంపేట్ గ్రామానికి పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి, వారిని సమీప ఆస్పత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న
## దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తొగుట జూలై 01:తొగుట మండలంలోని చందాపూర్ గ్రామంలో ఎనుముల విమల వెంకట్, ఏం డి శాన్ పాషా, కనకలక్ష్మి కనకయ్య నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న కొబ్బరికాయ కొట్టి రిబెన్ కట్ చేసి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా లబ్ధిదారులకు శాలువ కప్పి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. తాము మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు పథకం స్వంత ఇంటి కల నెరవేరుతుంది అని పేదవారు ఆత్మ గౌరవం పెంపొందుతుందని సంతోషం వ్యక్తం చేశారు... కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉలెంగుల్ల సాయి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఉపసర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా సత్తయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన ప్రవీణ్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆత్మకూరి రాజు,భారత్,బండారు,రమేష్ గౌడ్,సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి,జంగపల్లి ఆంజనేయులు,ప్రశాంత్,స్వామి, సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఓటు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :ఒక్క ఓటు ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఓటు లేకుండా ప్రజాస్వామ్యం లేదని ప్రజాస్వామ్యంలో ఓటరే విలువైన వ్యక్తి అన్నారు. జవహర్ నగర్ లో 100 శాతం నమోదే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిలుస్తామన్నారు. అనంతరం ఓటర్ జాబితాలోని ఓట్ల వివరాల ఫారమ్స్ ను ప్రతి ఓటు హక్కు ఉన్న ఓటర్లకు చేరాలనే దృఢ సంకల్పంతో బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లు కలిసి సంయుక్తంగా ప్రతి ఇంటికి ఓటర్ ఫారాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో,యువజన కాంగ్రెస్ నాయకులు మాట్ల వినయ్, శ్రీనివాస్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించుకుందాం...



ఆలయ కమిటీలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి: బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్మన ప్రజాప్రతినిధి ఆర్ సీ:కుత్బుల్లాపూర్ జూలై 01:తెలంగాణ రాష్ట్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించే బోనాల మహోత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన అమ్మవారి ఆలయాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్ శ్రీ కేపీ వివేకానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే నిధులను పొందేందుకు అర్హత కలిగిన అమ్మవారి ఆలయ కమిటీలు 2026 జూలై 5వ తేదీలోగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో అవసరమైన పత్రాలతో దరఖాస్తు సమర్పించాలని కోరారు. దరఖాస్తుతో పాటు ఈ క్రింది పత్రాలను తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. – కమిటీ లెటర్‌హెడ్‌పై వినతిపత్రం. – ఆలయ కమిటీ బ్యాంకు ఖాతా వివరాల (పాస్‌బుక్/బ్యాంకు అకౌంట్) ప్రతిని. – కమిటీ సభ్యుల ఆధార్ కార్డు ప్రతులను. – ఆలయానికి సంబంధించిన మూడు వేర్వేరు ఫొటోలను. – సమర్పించే ప్రతి పత్రంపై కమిటీ అధికారిక ముద్ర (స్టాంపు)తో పాటు కమిటీ ప్రతినిధుల సంతకాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి అమ్మవారి ఆలయ కమిటీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొందాలని, బోనాల మహోత్సవాలను మరింత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా మరియు వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు.

## మత్తును తరిమికొడదాం... ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:జవహర్ నగర్ ఎస్హెచ్ఓ సైదులు మత్తును తరిమికొట్టి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత ఫోన్లను దూరంపెట్టి, చదువుపై శ్రద్ధ వహించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జవహర్ నగర్ ఎస్హెచ్ఓ సైదులు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలు, ఆన్లైన్ మోసాలపై చైతన్యం కల్పిస్తూ క్రాంతి కళాబృందం వ్యవస్థపకుడు వెంకటాచారి ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జవహర్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సైదులు హాజరై మాట్లాడుతూ.. చరవాణికి మెసేజ్ పంపిస్తూ డబ్బులను కొల్లగొడుతున్న కేటుగాళ్ళపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత డ్రగ్స్ కు బానిసవుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రుల ఆశయాలను వమ్ముచేయవద్దని, మంచిమార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై రామునాయక్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్, నర్సింహా, ప్రసాద్, మంజుల, వెంకటేశం, అరుణ్ కుమార్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, క్రాంతి కళాబృంద సభ్యులు పాల్గొన్నారు.

## వార్డుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



హుజూర్‌నగర్//మనప్రజాప్రతినిధి :పట్టణ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో వార్డుల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మురుగు కాలువలు, రహదారులు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించి మెరుగైన పౌర సేవలు అందించేందుకు కృషి చేయాలని చైర్మన్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కత్తి సతీష్ కుమార్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్, విద్యుత్ శాఖ ఏఈ రాంప్రసాద్, అనంతి రాజశేఖర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్ననగర్ ప్రాథమిక పాఠశాలకు బీరువా అందజేత



మనప్రజాప్రతినిధి//హుజూర్‌నగర్:విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్ననగర్ ప్రాథమిక పాఠశాలకు స్థానిక 2వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం నిరంతరం అందిస్తామని తెలిపారు. గతంలో కూడా పాఠశాలలో పెయింటింగ్ పనులు చేపట్టించి, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కౌన్సిలర్ సేవాభావాన్ని అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సైదా నాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు, వనితా క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి గారిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలెక్టర్‌ను కోరారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని కలెక్టర్ మనూ చౌదరి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## మున్సిపల్ చైర్మన్ సమక్షంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



కోహిర్, జూలై 1 (మనప్రతినిధి): కోహిర్ మున్సిపల్ ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై వైద్యులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి త్యాగం మరియు సేవా భావం సమాజానికి ఆదర్శమని కొనియాడారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం అశోక్ వైస్ చైర్మన్ హన్నాన్ జావీద్ పట్టణ ముజాఫర్ అధ్యక్షుడు , సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పంది రాజు నియామకం
## పార్టీ నాయకత్వానికి పంది రాజు కృతజ్ఞతలు



మన ప్రజా ప్రతినిధి తొగుట జులై 01:తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే నా నియామకానికి సహకరించి, నన్ను ప్రోత్సహించిన ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ గాంధారి నరేందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చెరుకు విజయ్ అమర్ రెడ్డి ,తాజా మాజీ అధ్యక్షులు శ్రీ అక్కం స్వామి గారికిప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై పార్టీ నాయకత్వం ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిబద్ధతతో పని చేస్తానని, మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఈ సందర్భంగా పంది రాజు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి కార్యకర్తను కలుపుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

